# నిజం నిలకడ మీద తెలుస్తుంది

*  రచన : శ్రీకృష్ణ  *

(గత సంచిక తరువాయి)

సాయంకాలం ఐదు గంటలకు ముగ్గురూ బీచికి చేరుకుంటారు. ముగ్గురూ బీచిలో చల్లగాలిలో నెమ్మదిగా నడుస్తుంటారు.

అంతలో రామ్. శ్యామ్ కలుస్తారు.

వారితో మాట్లాడుతూ రఘు నడుస్తుంటాడు.

సావిత్రి, రంగడు కొంచెం వెనక నడుస్తుంటారు.

సావిత్రి యింతకుముందు రామ్, శ్యామ్‌తో కలిసి వారికి ఆనందం యివ్వలేదన్న కసితో యిప్పుడు సమయం దొరికింది గదా! అని రఘుతో 'ఈదినం వుదయం నీ కోసం మీయింటికి వచ్చాం. ఆ సమయంలో ఒకరి కౌగిలిలో ఒకరు బంధింపబడి వున్నారు. మేము యింట్లోకి వెళ్ళి చూచేటంతవరకు ఎవరో వస్తున్నారన్న సంకోచం కూడ లేదు వారికి. ఇప్పుడుచూడు మనల్ని విడచి వారిద్దరూ కులాసగ కబుర్లు చెప్పుకుంటూ వస్తున్నారు' అన్నారు.

రఘు వెనక్కు తిరిగి చూసి 'నాభార్య వట్టిపల్లెటూరి పిల్ల మనపై మర్యాదతో వెనక్కి తగ్గి నడుస్తోంది. వాడు మా పనికుర్రవాడు' అన్నాడు.

'సరే మాకేంలే వుదయం మా కళ్ళారా చూచాం గనుక నీతో చెప్పేం. లేకపోతే మీకేం నీమీద పగా? ఏమైనా సరే నీవు జాగ్రత్తగా చూసుకో... సరే మాకు ఆలస్యమైంది మేమువెళ్ళొస్తా ఒకే.... అంటూ రామ్, శ్యామ్ యిద్దరూ వెళ్ళిపోయారు. నేను కళ్ళారా చూడందే వీరెన్ని అంటే మాత్రం నాకేం? అయినా కాస్త గమనిస్తాను అనుకొని వెనక్కిచూచి రంగా రండి రా అని పిలచేడు.

తరువాత ముగ్గురూ బీచిలో కొంతసేపు కులాసగ గడిపి యిల్లు చేరుకుని భోజనాలు ముగించి సుఖంగా నిద్రపోయారు.

రామ్-శ్యామ్ బీచిలో చెప్పినమాటలు అప్పుడప్పుడు రఘుని వేధిస్తూనే వున్నాయ్. అతని మనస్సులోఅందోళన చెలరేగుతుంది,

ఈ విషయాలు రంగడికి సావిత్రికి తెలియవు. రఘు సావిత్రిని ఓ కంట కనిపెడుతూ అస్తమానూ కసురుకుంటుంటాడు.

ఓ నాడు రంగడు సావిత్రి దగ్గరకువెళ్ళి 'ఏమమ్మా! ఆనాడు మనము బీచికివెళ్ళివచ్చిన దగ్గరనుంచి బాబుగారు మౌనంగావుంటూ అప్పుడప్పుడు మిమ్మలిని, నన్ను కసురుకుంటున్నారు.' అని అన్నాడు 'అవును రంగా నాతోకూడ సరిగ్గా మాట్లాడటం.లేదు. రాత్రి చాలా రాత్రికి యింటికి వచ్చారు, ఇంత ఆలస్య మేమండి? అని అడిగితే నాయిష్టం నేను ఎప్పుడువస్తే నీకేం అని కసురుకున్నారు' అంది సావిత్రి.

అంతలో రఘువచ్చాడు. మామూలుప్రకారం సావిత్రి కోటు తీయబోతే సావిత్రిని వెనక్కునెట్టి తానే కోటు తీసి స్నానంచేసి బట్టలు మార్చుకుని బయటకు వెళ్తుంటె సావిత్రి అలా అడ్డంగావెళ్ళి 'భోంచేసి వెళ్ళండి చాల ఆలస్యమైంది. అన్నది 'నాకు భోజనంవద్దు. ఏమీవద్దు, మీరిద్దరూ తిని హాయిగా వుండండి' అని సావిత్రిని వెనక్కునెట్టి వెళ్ళిపోయాడు.

ఆ నాడు స్నేహితులు చెప్పిన మాటలే క్షణక్షణం గుర్తుకు వచ్చి రఘును పీడింప సాగాయి...

ఆనాడు భారత స్వాతంత్ర దినోత్సవం. అందరూ అనాడు ఆనందంగా పండగ చేసికొన్నారు, సాయంకాలం రంగడు. రఘు, సావిత్రి ముగ్గురు డ్యాన్సింగు చూడ్డానికి వెళ్ళేరు. అక్కడ రామ్-శ్యామ్ యిద్దరూ రఘుని 'నీవుకూడా వచ్చేవా?' అంటూ ముందు సీట్లోకి తీసికొనిపోయి తమ ప్రక్క కూర్చుండ బెట్టుకున్నారు. సావిత్రి, రంగడు వెనుక సీట్లలో కూర్చున్నారు,

డాన్సు మొదలు పెట్టేరు.

అసభ్యమైన యింగ్లీషు డ్యాన్సులు సావిత్రికి తలనొప్పి పుట్టించేయి. సావిత్రి 'రంగా నీవువెళ్ళి బాబుగారిని పిల్చుకొనిరా నాకు తలనొప్పిగావుంది యింటికి వెళదాం అంది,

రంగడు రఘుదగ్గరకెళ్లి 'బాబూ అమ్మగారికి ఈ డ్యాన్సులు నచ్చలేదట – తలనొప్పిగా వుంది. ఇంటికెల్దాం రమ్మని చెప్పారు' అన్నాడు.

'సరే వెల్దాం' అని 'వెళ్ళివస్తాను' అని స్నేహితులతో చెప్పాడు.

వారిద్దరు రఘు చెయ్యి పట్టుకుని ఆపి 'కూర్చో బ్రదర్ పూర్తయిన తరువాత వెళదువు కావలిస్తే వారిద్దరిని వెళ్లమని చెప్పు అన్నారు. 'సరి మీరు వెళ్ళండి నేను తరువాత వస్తాను' అని చెప్పాడు రఘు,

రంగడు జరిగిన సంగతి సావిత్రితో చెప్పేడు.

'సరే రంగా మనం వెళదాం రా' అంది సావిత్రి. ఇద్దరూ యిల్లు చేరుకున్నారు, ఇదే అదనని రామ్-శ్యామ్ యిద్దరూ రఘుతో 'చూచావా మాటవరసకు అన్నావో లేదో యిదే సందు అని అని యిద్దరూ కలిసి వెళ్ళారు భర్తను వదలి ఎలా వెళ్లేది అన్న సంకోచమైనా ఆవిడకు లేకపోయిందే? నిన్ను వదలి వారిద్దరు కాస్తంత అయిన లజ్జలేకుండా వెళ్ళారు. ఉన్నత పదవిలో వున్నావు. నీ మర్యాదకు భంగం కలుగకుండా చూసుకో. డ్యాన్సింగ్ చూడ్డం యిష్టంలేకపోతే తలవంచుకుని కూర్చుని వుండేదికాని నిన్ను విడచి వెళ్తుందా ఆడది ఏం చేయాలనుకున్నా చేయగలదు, బ్రదర్ జాగ్రత్త' అని లేనిపోని మాటలు చెప్పారు,

రఘు మనస్సులో మాసిపోయిన అనుమానాలన్నీ ఒక్కసారిగా భూకంపంవలె చెలరేగినయ్. తల బండి చక్రాల్లా తిరగ నారంభించింది. ఇక ఆ మాటలు వినలేక 'చాల్లెండి యిక నేను వెళ్తాను' అని హాలు బయటికి వచ్చేశాడు, రఘుకి ఎటూ తోచక పిచ్చివాడిలా దార్లు సరిగా తెలియక కళ్ళు మైకం కమ్మి క్రింద మీద పడుతూ కాలి నడకతోనే యిల్లు చేరుకున్నాడు.

ఇంటికి వెళ్ళిన తరువాత సావిత్రికి తలనొప్పి ఎక్కువగా నుండుటచే రంగడిని 'రంగా! నాకు తలనొప్పి హెచ్చుగావుంది. కొంచెం అమృతాంజనం తలకు రాయరా' అంది. రంగడు అమృతాంజనం సీసా తీసికొని సావిత్రి తలకి రాస్తుంటాడు.

అంతలో రఘు లోనికి ప్రవేశిస్తాడు, మంచంమీద పడుకున్న సావిత్రిని, తలదగ్గర కూర్చున్న రంగడిని చూస్తాడు.

రంగడు రఘుని చూసి 'అమ్మా! బాబుగారు వచ్చేరు' అని సావిత్రితో చెప్పి రఘుతో 'బాబూ! అమ్మగారికి తలనొప్పి ఎక్కువగా వుంది చూడండి' అన్నాడు.

రఘు ఎదురుగావచ్చిన రంగడిని చేతికొద్దికొట్టి 'పో దూరంగా నాదగ్గర యింకేమీ మాట్లాడవద్దు. నీవు - అది ఎక్కడికెళ్ళినా ఏమైనా నాకక్కర లేదు. నాయింట్లోంచి తక్షణం వెళ్ళండి' అన్నాడు కోపంగా,

ఇదంతా చూస్తున్న సావిత్రి 'ఏమండీ! నేనేం చేసాను? నామీద మీకెందుకింతకోపం? రంగడు మన అబ్బాయి లాంటివాడు. అమాయకుడు, వాణ్ణి అలా కొట్టారు. వాడేం చేసాడు-దిక్కులేనివాడు. వాణ్ణి ఏమీ అనకండి' అని కాళ్ళమీద పడింది. రఘు సావిత్రిని కాలికొద్ది గట్టిగా తన్ని గదిబయటకు జుత్తుపట్టుకొని ఈడ్చాడు. ఆ రాత్రి ముగ్గురు అన్నం తినకుండా నిద్ర పోయారు.

రఘుకి అర్ధరాత్రి తెలివి వచ్చింది. ప్రక్కని పడుకొని యున్న సావిత్రిని చూచి పాపిష్టిముండ యిటువంటి నీచురాలు వున్న వకటే లేకపోయినా వకటే. దీన్ని పొడిచి చంపితే పీడ విరగడైపోతుంది అనుకుని డ్రాయరుతీసి కత్తి తీసేడు. బయట వరండాలో నిద్ర రాకయుండిన రంగడు రఘు డ్రాయరు లాగిన చప్పుడు విని అనుమానంతో లోనికి తొంగి చూసాడు. వెంటనే వెళ్ళి రఘు, చేతిని పట్టుకొని బాబూ అమ్మగారు నిర్దోషి కిట్టనివాళ్ళు మీ కాపరం చెడగొట్టాలని ఏవో చెడ్డమాటలు చెప్పివుంటారు. కావలిస్తే నన్ను చంపండి అని రఘు చేతిలో కత్తి తీసికొంటాడు.

.... .... .... .... ....

తెల్లవారుతుంది, రఘు స్నానంచేసి కాఫీకూడ త్రాగకుండ యింట్లోంచి బయటకు వెళ్తాడు. రాత్రి జరిగిన సంగతి సావిత్రికి ఏమి తెలియదు.

ఉదయం లేచి ఏడుస్తూ అరుగుమీద కూర్చున్న రంగడిని చూచి 'ఏరా! రంగా ఏడుస్తున్నావ్' అని అడిగింది,

రంగడు రాత్రి జరిగిన సంగతేమీ సావిత్రితో చెప్పక 'ఏంలేదమ్మా! రాత్రి నా కలలో భయంకరమైన పిశాచి తమపైకి దుమికి మీ పీక నులిమి చంపినట్లు వచ్చింది. ఆ కల నిజమవుతుందో, ఏమో అని భయంగా వుంది' అన్నాడు ఏడుస్తూ

రాత్రి నీవుకన్న కలే నిజమైతే నాకని వదలిపోయేది. నావంటి నిర్భాగ్యురాలిబ్రతుకు ఎందుకు చెప్పు, నామీద లేనిపోని అపనిందలు–ఆ అపనిందలు భరించేకన్నా చావే నయం' అన్నది.

రంగడు 'అమ్మా! నామూలాన్నే నీకీనిందలు. తల్లి వైనా అక్కవైనా నీవే అనుకున్నాను. కాని పాడు లోకం మనమీద అపనిందలు వేస్తుంది. నావలన నీ కెందుకు కష్టం. ఇక నేనీయింట్లో వుండను. నీవైనా సుఖంగా వుండు' అన్నాడు.

'ఒద్దు రంగా తమ్ముడువంటివాడివి నీవుకూడా నన్ను విడచిపోతే నేను బ్రతకలేను' అన్నది సావిత్రి,

............................

రఘుకి హైద్రాబాద్ ట్రాన్స్ఫర్ అయినట్లు వుత్తరం వస్తుంది, ఇంటికివచ్చి సావిత్రితో చెపుతాడు.

సావిత్రి 'ఏమండీ మనప్రయాణం ఎప్పుడు సామాను లన్నీ ప్యాక్ చేయాలా' అన్నది.

'సామానులు ఏవీ ప్యాక్‌చేయొద్దు ముందు నేనువెళ్ళి అక్కడి పరిస్థితి ఎలా వున్నదో చూచి నిన్ను తీసికొని వెళ్తాను. నేను రావడం ఆలస్యమైతే యింటి ఖర్చులకు డబ్బు పంపిస్తాను.' అన్నాడు రఘు.

'నేను ఒక్కర్తెనే వుండలేను–నేనూ మీతోనేవస్తాను' అన్నది సావిత్రి

'ఒద్దు సావిత్రీ యిప్పుడే నీవువస్తే ఇల్లుదొరకక చాల యిబ్బందిపడాలి నీకు వారానికి ఒకసారి వుత్తరం వ్రాస్తాను, నీవు తిరిగి సమాధానంవ్రాయి'అని సావిత్రితో చెప్పి – మర్నాడు తన ప్రయాణానికి కావలసిన సామాను లన్నీ సర్దుకున్నాడు.

మర్నాడు వుదయం కాఫీత్రాగి బట్టలు వేసుకుని సిద్ధంగా వున్నాడు రఘు, అంతలో ప్యూన్‌వచ్చి 'రండి సార్ బండికి టైమైంది' అన్నాడు.

రగు సావిత్రిని జాగ్రత్తగా వుండమనిచెప్పి తాను వూరికి వెళ్తాడు,

రఘు హైద్రాబాద్ చేరగానే తన పనిలో జాయిన్ అయ్యేడు. రగుకి అక్కడ ఒక్కక్షణమైన తీరికలేక సావిత్రికి వుత్తరం వ్రాయడు.

రగుకి సౌకర్యాలు సరిగాలేకను, అనుమానాలు ఆవేద నలు మనస్సులో చెలరేగుతుండుటచేతను కుమిలిపో తుంటాడు,

తన మనస్సులో 'ప్రపంచం నన్ను ఎంత నిందిస్తు న్నదో? ఒంటరిగా ఓ పడుచు కుఱ్ఱవాడిని పడచు దానిని యింటిలో వదలివచ్చాను, అన్నీతెలిసిన ఆన్యాయాధిపతే యిలాచేసేదేమిటి? అని యీపాడులోకం నన్నెంత నింది స్తున్నదో? నా బ్రతుకంతా బగ్నం కావలసిందేనా? విచా రిస్తుంటాడు,

మద్రాసులో సావిత్రి రగువెళ్ళి రెండు మాసాలైనా వుత్తరం వ్రాయలేదేమా? అని ఎదురు చూస్తుంటుంది.

ఒకనాడు పోస్టుమేన్ సావిత్రిచేతికి వుత్తరం యిస్తాడు. సావిత్రి సంతోషంతో వుత్తరం చదువుతుంది. కాని అందులో 'నేను క్షేమం, నీ క్షేమం తెలియజేయి అని వ్రాసి' ఎడ్రసుమాత్రం తెలియజేసాడు రఘు.

ఆవుత్తరంచూసి సావిత్రి రంగడిని పిలచి 'చూచావా రంగా ఆయన యిక్కడికివచ్చే మార్గంకాని మనలను తీసికొని పోయేమార్గం కాని ఏమీలేదు. బదులు వుత్తరం మాత్రం వ్రాయమన్నారు.' అంది విచారంగా.

'అమ్మా! బాబుగారికి నామీద అనుమానం, యిరుగు పొరుగువారుకూడ మనమీద లేనిపోని అపనిందలు వేస్తు న్నారు నావలన నిర్దోషివైన నీకుకూడ కష్టాలే నేనింక యీ యింట్లో వుండను' అన్నాడు రంగడు.

'నీవుకూడ ఈ సమయంలో నన్ను విడచి వెళ్తావా రంగా? అంది!

'అవునమ్మా మనిద్దరదీ సోదరప్రేమ. కాని యీ గుడ్డిలోకం చూడలేదమ్మా – మనిద్దరం కన్నబిడ్డలలా వుండడం' అన్నాడు రంగడు! 'రంగా బాబుగారు వచ్చే వరకు ఓపికపట్టు. నిజం నిలకడమీద తెలియకుండాపోదు.' అని సముదాయించింది సావిత్రి.

సావిత్రి, రఘు హైద్రాబాద్ వెళ్ళేసరికి ఐదు మాసముల గర్భవతి. కాని సిగ్గుచేత రఘుకి చెప్పలేకపోతుంది,

ఇప్పుడు కాగితం తీసికొని 'మీరు వెళ్ళేసరికి నేను గర్భవతిని - ఇప్పుడు యేడవమాసము, మొదట్లో మీతో చెప్ప లేక సిగ్గుపడినందుకు క్షమించవలెను. నాకు యిక్కడ చాల కష్టంగావుంది, మీరు వెంటనే సెలవు పెట్టిరావలెను' అని వ్రాసి 'పోస్టులో వెయ్యిరా రంగా' అని చెప్పింది.

అలాగే నమ్మా అంటాడు రంగడు, కాని అది పోస్టులో వెయ్యడం మరచి పోతాడు.

రగుకి సౌకర్యాలు సరిగా లేకపోవుటచేతను, మనో వ్యాధితోను మంచం పడతాడు. రగుని అక్కడివారు ఆసుపత్రిలో జాయిన్ చేస్తారు. రగు కోలుకొని తరువాత మూడునెలలు సెల్లవుపెట్టి మద్రాసు వస్తాడు.

రగు యిల్లు చేరేసరికి సావిత్రి మగబిడ్డను ప్రసవిస్తుంది.

రగు రాక గమనించి రంగడు ఎదురుగాపోయి- 'ఇదేనా బాబూ రావటం. క్షేమమే కదా? మీ అబ్బాయిని చూడండి......అచ్చంగా మీపోలికే అమ్మగారు లేవలేని స్థితిలో వుంది. దగ్గరకెళ్ళిచూడండి' అన్నాడు,

రంగడిని కోపంగా చూస్తూ ఏమి మాట్లాడకుండా తిన్నగా సావిత్రి దగ్గిరకు వెళ్ళేడు.

సావిత్రి నెమ్మదిగా మంచంమీదనుండిలేచి 'ఏమండీ! యిదేనా రాక? క్షేమమేకదా?' అంది.

రగు మనస్సులో అగ్నిజ్వాలలు చెలరేగినవి. సావిత్రి మాటలు వినక గభీలున మంచంమీదనున్న పసిబిడ్డను చేతిలోనికి తీసికొని 'సావిత్రీ నిజం చెప్పు. ఈ బిడ్డ నాదేనా? నాతో ఒక్కనాడన్నా చెప్పేవా? నేను లేనప్పుడు నాకళ్ళుకప్పి నీ ఆటలన్నీ ఆడి తుదకు నీవు సంపాదించుకొన్న ఆట వస్తువు యిదేనా? పాపి నాకు ఎంత ద్రోహం తలచావు? నిన్ను మనసారా ప్రేమించాను, నిజం చెప్పు లేదా నిన్ను నీబిడ్డను సర్వనాశనం చేస్తాను' అన్నాడు.

సావిత్రి గడగడ వడకుతూ రగు కాళ్ళపైన పడి వెక్కి-వెక్కి యేడుస్తూ 'స్వామి సాక్షిగా యీ బిడ్డ మీదే నేను మొదట చెప్పుటకు సిగ్గుపడాను, కాని తరువాత మీకు వుత్తరంలో తెలియచేసాను.'

రగు ఆశ్చర్యపోతూ 'నాకు వుత్తరంలో వ్రాసావా? దుర్మార్గురాలా అబద్దాలుకూడా నేర్చావ' అన్నాడు.

'మీరు నామీద లేనిపోని నిందలు వేస్తున్నారు. ఇది మీకు ధర్మమా, మిమ్మల్ని ప్రేమించి యిల్లు విడచి తల్లి దండ్రులను విడచి వచ్చాను. మీరెంత హింసించినా మీపాదాలచెంతనే పడియున్నాను. నిజం నిలకడమీద తెలుస్తుంది తొందరపడకండి. రంగడు అమాయకుడు లోకులు కాకులు వంటివారని మీకు తెలియదా? వాడు దిక్కులేనివాడు. వాడికి అన్నీ మనమే మీకు మనశ్శాంతి లేకపోతే ముందు నన్ను చంపేయండి. కాని - వాడిని మాత్రం హింసించకండి. ఆపాపం మనకే చుట్టుకుంటుంది. నేను సిగ్గుతో మీతో చెప్పకుండా దాచినందుకు తప్పు నాది. ఆ ప్రతిఫలం నేనే అనుభవించాలి. ఈ పసిపాప మీ బిడ్డే. నన్ను చంపేయండి' అంటూ రగు కాళ్ళ మీద పడుతుంది.

రగు సావిత్రిపై కాస్తయిన దయ తల్చక ఆమె జుట్టు పట్టుకొని బయటకు త్రోచి, బిడ్డను బయటకు విసరి 'పోండి. ఎక్కడైనా చావండి. నాకు కనిపించకండి' అంటూ తలుపులు మూస్తాడు.

అంతలో రంగడు తలుపు తెరచుకొని రగు దగ్గరకెళ్ళి 'బాబూ! కావలస్తే నన్ను చంపండి. అమ్మగారు మహా యిల్లాలు' అన్నాడు. రగు రంగడిని తన్ని 'నీవుకూడ దానితోనే పో' అన్నాడు.

బయటపడియున్న సావిత్రి ఆవేశంతో చంటిబిడ్డను అక్కడే వదిలి ఊరిబైటకు పరుగెత్తుకొనివెళ్ళి వేగంతో అలలైపారుతున్న ఓ నదిలో దుముకుతుంది,

బయట చంటిపిల్లాడు ఏడుపువిని రంగడు బిడ్డను యెత్తుకొని సావిత్రి కనిపించకపోవుటచే రగు దగ్గరకెళ్ళి 'బాబూ! అమ్మగారు కనిపించడంలేదు. ఈ పసిబిడ్డను చూడండి. అభం - శుభం యెరుగడు' అంటూ రగు కూర్చున్న మేజాదగ్గరకి వెళ్ళేడు. మేజామీద సావిత్రి వ్రాసి పోస్టు చెయ్యమని రంగడికి యిచ్చిన కవరు కనిపిస్తుంది.

(తరువాయి 19 వ పుటలో)

(10 వ పేజీ తరువాయి)

రంగడు ఆవుత్తరం చేత్తో తీసికొని 'బాబూ! యిదిగో అమ్మగారు మీకు వ్రాసినవుత్తరం. నేనే పోస్టు చెయ్యడం మరచి పోయాను' అంటూ కవరు చేతికిస్తాడు.

రగు వుత్తరం చూచి నిలువున నీరైపోతాడు. తల గిర్రున తిరుగుతుంది. జుట్టు చేత్తోపట్టుకొని సావిత్రీ అని పిచ్చిగా కేక వేస్తాడు.

'సావిత్రీ! నీమీద నింద మోపేను. నిర్దోషివి. నేను చెప్పుడు మాటలు విన్నాను. నాకు మొదటే విషయం చెప్పివుంటె యింతవరకు వచ్చేదికాదు, నా సంసారం నాశనం అయ్యింది. నాకంతా అర్థమైంది. ద్రోహులు రామ్, శ్యామ్ వారే దీనికి కారకులు' సావిత్రి నిర్దోషి- సావిత్రి నిర్దోషి అంటూ పిచ్చిగా వీధులవెంట పడతాడు.

రంగడు బిడ్డను సముదాయిస్తూ రగువెంట పడతాడు.

..................................

ఆనాడు శుక్రవారం. సూళ్ళూరుపేటలో రామయ్య ఉదయం ఆరుగంటలకు లేచి కాలకృత్యాలు తీర్చుకొని చెంగాళమ్మగుడికి యెదురుగానున్న నదిలో జపం చేస్తూ మునుగుతున్నసమయంలో ఒక శవం కాళ్ళకడ్డంగా వస్తుంది. రామయ్య ఏమి సంకోచించక గభీలున దానిని తనచేతులలోనికి తీసికొని చెంగాళమ్మ విగ్రహం ముందుకు తీసికెళ్ళి తనచెంబులోనున్ననీళ్ళు - కొనవూపిరితోమున్న ఆమె ముఖంమీదజల్లి వుపచారంచేసి చెంగాళమ్మని ప్రార్థిస్తాడు. ఆ కళేబరం రంగారెడ్డి కూతురు సావిత్రిదని గుర్తించి ఆశ్చర్యపోతాడు.

అదృష్టవశాత్తు సావిత్రికి స్పృహ వస్తుంది, రామయ్య సంతోషంతో యింటికి తీసికొనివెళ్ళి సంగతులన్నీ సావిత్రిని అడిగితెలుసుకొని అయిందేదో అయింది, నీవు మాయింటనే వుండమని చెపుతాడు.

..................................

యర్రబాళెంలో రంగారెడ్డి - పార్వతమ్మ యిద్దరు ఓసారి కూతురుని-అల్లుణ్ణి చూసిరావాలని ప్రయాణ సిద్ధంలో వుంటారు,

ఆసమయానికి ఒకవ్యక్తి పిచ్చివాడిలా చిరిగినగుడ్డలు రేగినజుట్టుతో 'సావిత్రి నిర్దోషి' అంటూ పెద్దగా కేకలు వేస్తూ రంగారెడ్డిగారి యింటిముందు ఆగుతాడు.

రంగారెడ్డి, పార్వతమ్మ యింటిముందున్న వ్యక్తి రగుని చూసి, ఆతని కేకలు విని నిర్ఘాంత పోతారు. రంగారెడ్డి రగుని ఇంట్లోనికి తీసికొనివెళ్ళి ఓదారుస్తాడు.

రంగడు పసిబిడ్డను ఒదలకుండా గట్టిగా పట్టుకొని ఏ ఆపద రాకుండా కాపాడుతూ రంగారెడ్డి యిల్లు చేరుకుని, 'దొరగారూ! సావిత్రమ్మ యిక్కడికి వచ్చిందా? చంటి బిడ్డనుకూడ వదలివెళ్ళిపోయింది' అంటూ ఏడుస్తాడు.

కుమారుని యిన్నిదినాలకు చూచినందుకు చంద్రమ్మ సంతోషిస్తుంది,

పార్వతమ్మ రంగడి చేతిలో చంటిబిడ్డను తీసుకొంటుంది,

రంగారెడ్డి రగుని ఓదార్చి 'నాయనా! రఘూ! జరిగిందేదో జరిగింది. ఇప్పుడు విచారించి లాభం లేదు, మనిద్దరం సావిత్రిని వెతకుదాం. ముందు మీనాన్నగారిదగ్గరకుపోయి-ఈ సంగతిని చెపుదాం' అని పుల్లడిని పిలచి 'ఒరేయ్! బండి సిద్ధం చేయరా' అని చెప్పి రగు-రంగారెడ్డి సూళ్ళూరుపేట చేరుకుంటారు, వారితో పార్వతమ్మ-రంగడు పసిబిడ్డను తీసికొని బయలుదేరుతారు. బయిట ఎడ్లబండి చప్పుడు విని, రామయ్య-సావిత్రి ఆశ్చర్యంగా చూస్తూంటారు!

బండ్లో నుండే రగు సావిత్రిని చూస్తాడు. వెంటనే బండిదిగి సావిత్రి దగ్గరకు పరుగెత్తి 'సావిత్రీ నీవు నిర్దోషివి, నీమీద అపనిందలు మోసి నిన్ను కష్టపెట్టేను, నిజం నిలకడమీద తెలిసింది. నన్ను క్షమించు' అంటూ కళ్ళతడిపెట్టేడు, వెచ్చటి ఆనందభాష్పాలు ఆమె చేతుల మీద పడ్డాయి,

రగుని చూసి సావిత్రి 'ఎంతమాటన్నారండి. నేను మిమ్మల్ని క్షమించాలా? జరిగిందేదో జరిగింది, మీకు నిజం తెలిసింది, అంతేచాలు' అంటూ భర్త:పాదాలకు వంగి నమస్కరిస్తుంది, అందరు ఆనందంగా ఏకమై యధాప్రకారం వారి స్వగ్రామం చేరుకొంటారు,

పెద్దల ఆశీర్వాదాలతో రఘు, సావిత్రీలకు మహా వైభవముగా పెండ్లి జరుగుతుంది.

**అయిపోయింది.**